# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 05 మార్చి 2024


## వైకాపా మునిగిపోయే పడవ : తులసిరెడ్డి



**వేంపల్లె, మార్చి 4, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని అయి పోయిందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా మునగిపోయే పడవ అని, కాంగ్రెస్ పార్టీకి పునర్వైభ వం ప్రారంభమైందన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా చిత్తు చిత్తుగా ఓడిపోతుందన్నారు. తెలంగాణలో కేసీఆర్‌కు పట్టిన పరిస్థితి సీఎం వైఎస్ జగన్‌కు పడు తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల్లో జగన్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉందన్నారు. రైతులు, మహిళలు మండిపోతున్నారని ఆరోపిం చారు. ఒక్కసారి అధికారమిచ్చినందుకు రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టుపెట్టారని, మరోసారి అధికార మిస్తే రాష్ట్రం మొత్తాన్ని హోల్‌సేల్‌గా తాకట్టు పెడతారని సీఎం జగన్‌పై తులసిరెడ్డి తీవ్రంగా విరుచుకు పడ్డారు. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా వచ్చే ఎన్నికల్లో వైకాపాకు భారీ ఓటమి తప్పదని చెప్పడం గమనార్హమన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, నాయకులు కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలని తులసిరెడ్డి పిలుపు నిచ్చారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే వైఎస్ఆర్ ఆశయ లక్ష్యమని, ఆయన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని, స్వగృహ ప్రవేశం చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్మీడియట్ పరిక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**రాయచోటి, మార్చి 4, ప్రభాత వార్త :**



అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాయచోటిలోని పద్మావతి జూని యర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీ క్షల నిర్వహణను అకస్మికంగా సంద ర్శించి తనిఖీ చేశారు. 2023-24 సంవత్సరానికి సంబం ధించి మార్చి 1 నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీ డియట్ పరీక్షలను జిల్లాలోని వివిధ కేంద్రాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయం రాయచోటిలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రమైన పద్మావతి జూనియర్ కళాశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ గురించి జిల్లా విద్యాశాఖ అధికారిని, పరీక్షల ఇన్విజిలేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరీక్షల నిర్వహణ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## - తెదేపా ప్రధాన కార్యదర్శి కిశోర్‌కుమార్‌రెడ్డి



**కలికిరి, మార్చి 4, ప్రభాతవార్త**

పీలేరు నియోజకవర్గంలో తెదేపా గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త, తెదేపా నాయకులు ఒక సైనికుడిలా పని చేయాలని పీలేరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం నగిరిపల్లెలో క్లస్టర్, బూతు లెవల్ ఏజెంట్లు తెదేపా నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం ఎన్నో అరాచకాలకు, అక్రమాలకు పాల్పడిందన్నారు. వారి అరాచకాలపై మనందరం సమిష్టిగా ఎన్నో పోరాటాలు చేశామన్నారు. తెదేపా అధిష్టానం ఏ కార్యక్రమం చేపట్టినా మనందరం సమిష్టిగా ఎదుర్కొన్నామన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని అసలైన సమయం ఆసన్నమైందని ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి తెదేపా అరాచకాలపై ప్రజలకు వివరించాలని అదే విధంగా తెదేపా అధికారంలోకి వచ్చిన తరఉవాత అమలు చేసే సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. జగరనున్న ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసే విధంగా ప్రజలను కోరాలని ఆయన తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో గత 35 సంవత్సరాలుగా తమ నల్లారి కుటుంబం చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఈ విషయం ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం, నాయకులు నిజంగా ప్రజలకు సేవ చేసి ఉంటే ఇలాంటి చీరలు పంపిణీ చేసే కార్యక్రమానికి సిద్దమవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బూతు లెవల్లో కష్టపడిన వ్యక్తుల సూచనల మేరకే పనులు చేయడం జరుగుతుందన్నారు. కావునా ఈ 40 రోజులు ప్రతి కార్యకర్త ప్రత్యేక దృష్టి పెట్టి తెదేపాను గెలిపించేందుకు కష్టపడి పనిచేయాలని కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం ఆరు మండలాల తెదేపా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## టికెట్‌పై అభ్యర్థులకు

# తెదేపా అధిష్టానం క్లారిటీ..!?

## బోర్డులు మడతపెడుతున్న ఆశావహులు.. సేవలకూ పుల్‌స్టాప్..!

**అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లాలో మొదటి విడతలో 6 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి రాయచోటి, తంబళ్లపల్లి, పీలేరు అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను తెదేపా అధి ష్టానం తెదేపా, జనసేన ఉమ్మడి అభ్యర్థులుగా ప్రకటించారు. జిల్లాలో ఇంకా రాజంపేట, రైల్వేకోడూరు, మదనపల్లి అసెంబ్లీ స్థానాల్లో తెదేపా, జనసేన పార్టీలు ఉమ్మడిగా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. కాగా తెదేపా టికెట్ కోసం అభ్యర్థు లను ప్రకటించని మూడు అసెంబ్లీ స్థానాల్లో సుమారుగా డజను మంది పోటీ పడడం జరిగింది. వీరంతా రెండు మూడు నెలల నుండి కార్యాలయాలు ప్రారం భిం చుకొని, ప్రజలకు దగ్గరయ్యేందుకు వివిధ సేవా కార్యక్రమాలు ముమ్మ రంగా చేపట్టడం జరిగింది. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భం గా నియోజకవర్గ వ్యాపితంగా పెద్ద ఎత్తున డిజిటల్ బ్యానర్స్ ఎక్కడ పడితే అక్కడ ఏర్పాటు చేస్తూ హంగామా చేశారు. ప్రస్తుతం అభ్యర్థిత్వాలపై తెదేపా అధిష్ఠానం అధికారికంగా ప్రకటించకపోయినా ఎంపిక చేయబోతున్న కొంతమంది అభ్యర్థులకు ఒక క్లారిటీ ఇస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేసుకోవాలని, ప్రజలను కలుసుకోవాలని సంకేతాలు కొన్ని రోజుల నుండి ఇస్తుందని సమాచారం. దీంతో చాలామంది ఆయా నియోజకవర్గాల్లో టికెట్ కోసం హంగామా చేస్తూ వచ్చిన కొంతమంది అభ్యర్థులు తాము ఏర్పాటు చేసుకున్న కార్యాలయాల వద్ద బోర్డులు మడతపెడు తున్నారు. సేవా కార్యక్రమాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నారు. దీంతో గత 15 రోజుల ముందు అభ్యర్థిత్వాల కోసం పోటీ పడ్డ నేతల హంగామా చాలావరకు చెప్పవచ్చు. టికెట్ దక్కుతుందన్న ఆశతో వివిధ వర్గాల ప్రజలపై ఎక్కడలేని ప్రేమను ఒలక బోసిన నేతలు చాలామంది నేడు కనుచూపుమేరలో కనిపించడం లేదంటే అతిశ యోక్తి కాదు. ఇకపోతే జిల్లాలో తెదేపా, జనసేన పార్టీల విషయానికి వస్తే అభ్యర్థి త్వాలు ప్రకటించని ఈ మూడు అసెంబ్లీ స్థానాల్లో రాజంపేట, మదనపల్లి అసెంబ్లీ స్థానాలను జనసేన కోరుకుంటుంది. ఈ నేపథ్యంలో తెదేపా, జనసేన అధినేతల మధ్య జరిగిన చర్చల్లో అన్నమయ్య జిల్లాలో ఏఏ స్థానాల్లో తెదేపా, జనసేన పార్టీలు ఉమ్మడిగా పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. దీంతో అన్నమయ్య జిల్లాలో ప్రకటించని మూడు అసెంబ్లీ స్థానాల్లో తెదేపా అభ్యర్థులు పోటీ చేస్తారా? జనసేన అభ్యర్థులు పోటీ చేస్తారా? అన్న అంశంపై ఆయా పార్టీ ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలతో పాటు కార్యకర్తల్లో సందిగ్ధత కొనసాగుతుంది. వర్గ రాజకీయాలకు నిలయమైన అన్నమయ్య జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నియోజకవర్గాల్లో తెదేపా, కొన్ని నియోజకవర్గాల్లో వైసిపి సిద్ధమై ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. మొత్తానికి ఈ నెలలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో జిల్లాలో అన్ని నియోజకవర్గాల అభ్యర్థిత్వా లకు సంబంధించి పూర్తిస్థాయిలో స్పష్టత రానుంది. మరోప్రక్క తెదేపా, జనసేనల మధ్య ఏర్పడిన పొత్తుతోనే జిల్లాలో ఏ నియోజకవర్గం ఏ పార్టీకి పొత్తులో కేటా యిస్తారో అన్న సందిగ్ధతతో ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఇబ్బంది కరం గా ఉంటే తాజాగా బిజెపితో పొత్తు అంశం ఆ పార్టీ టికెట్టు ఆశిస్తున్న అభ్య ర్థుల ను మరింత గందరగోళంలో పడేస్తోంది. ఇందుకు సంబంధించి ఇంకా ఎలాం టి స్పష్టత అటు బిజెపి నుండి కాని, ఇటు తెదేపా, జనసేన కూటమిల నుండి వెలు వడలేదు. కాగా జిల్లాలోని రాజంపేట పార్లమెంటు స్థానం నుండి తెలుగుదేశం పార్టీ సుగవాసి బాలసుబ్రమణ్యం అభ్యర్థిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసింది. ఇక అధికారికంగా ప్రకటించడమే తరువాయి. ఎన్నికల్లో గెలుపు గుర్రాలే ప్రామా ణికంగా చేసుకొని తెలుగుదేశం, జనసేన అధినేతలు పొత్తులో భాగంగా జిల్లాలోని అసెంబ్లీ స్థానాలపై కసరత్తు పూర్తిచేసినట్టు సమాచారం. జిల్లాలో జనసేన కోరు తున్న స్థానాలు కేటాయించాలంటే ఆపార్టీ సూచించే అభ్యర్థులు బలమైన అభ్యర్థిత్వాలుగా

# కోట్ల రూపాయలు ప్రజా ధనం మట్టికట్ట పాలు

**- ఎకరాకు నీరందించని గుంటకు కోట్ల రూపాయలు**

**- ప్రజా ధనం దుర్వినియోగం.. కాంట్రాక్టర్లకు ధనయోగం**

**- తూతూ మంత్రంగా మట్టి కట్ట పనులు**

**ఓబులవారిపల్లె, మార్చి 4, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం, రైతు ప్రయోజనాల కోసం చెరువు లు, కుంటలు అభివృద్ధి చేయాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రజా ప్రయోజనాలు చేస్తున్నా కొందరు బడా బాబులు ఎకరాకు నీరు అందించని గోవిందమ్మకుంటకు(అలియాస్ సురభి కుంటలకు) రూ.55లక్షలు నిధులు ఏర్పాటు చేసి తూతూ మంత్రంగా నాసిరకంగా మట్టి కట్ట పనులు చేపట్టారని పలువురు విమర్శిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం కాంట్రాక్టర్లకు ధన యోగం అనే పదాలకు నిలువెత్తు నిదర్శనం. కడప-చెన్నై ప్రధాన రహదారి మంగంపేట వద్ద ఉన్న గోవిందమ్మకుంట కుడి, ఎడమ కాలువలకు దాదాపు వంద మీటర్లు కూడా లేని ఈ మట్టి కట్ట మరమ్మతులకు లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నారని విమర్శలున్నాయి. కట్ట చుట్టూ కంప చెట్లు తొలగించకుండా, పూడిక తీత చేపట్టకుండా కుంటలోని మట్టినే కట్టగా మార్చి కనీసం రూ.10లక్షలు కూడా మట్టి కట్టలకు ఖర్చు చేయలేదని పలువురు ఆరోపిస్తూ విమర్శిస్తున్నారు. మరికొంత మంది రైతులు పూడిక తీత పనులు చేపట్టి ఏదైనా రైతులకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని అలా కాకుండా కేవలం కాంట్రాక్టు పనులు చేసుకొని జేబులు నింపుకోవాలనే ఉద్దేశంతో బిల్లులు కాజేయాలని కంకణం కట్టుకున్నట్లు కొందరి కాంట్రాక్టర్ల శైలి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు ధ్రుతరాష్ట్రుని పాలన అవలంభిస్తూ కమీషన్ల పర్వం కొనసాగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించి ప్రజా ప్రయోజనాల నిధులు కాపాడాలని పలువురు రైతులు పాలకులు, అధికారులను కోరుతున్నారు.


**రాష్ట్ర ఆర్థికాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం : ఎమ్మెల్యే రాచమల్లు ...2లో**

**ఇసుక క్వారీలో ధర్నాకు దిగిన ట్రాక్టర్లు, టిప్పర్ల డ్రైవర్లు ...2లో**

**రైతులకు అందుబాటులో ఉండాలి**

మండల వ్యవసాయ అధికారి ఎం.వెంకట కృష్ణారెడ్డి ...2లో







## కోర్టు పరిధిలోని అంశాలపై మాట్లాడటం సరికాదు

**పులివెందుల, మార్చి 4, ప్రభాతవార్త**



కోర్టు పరిధిలోని అంశాలపై బీటెక్ రవి మాట్లాడటం సరికాదని, అందరి అండదండలతో దస్తగిరి అక్రమాలకు అంతులేకుండా పోయిందని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నా రు. ఇంతపెద్ద వైఎస్ కుటుంబంలో సునీతకు మద్దతు ఇచ్చే వారే కరువయ్యారని బీటెక్ రవి విమ ర్శలపై ఆయన మండిపడ్డారు. సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీటెక్ రవి ఇటీవల కాలంలో నార్కో అనాలసిస్ పరీక్ష లకు సిద్ధం కావాలన్న మాటలపై ఆయన మండిపడుతూ కోర్టు పరిధిలోని అంశాలపై మాట్లాడటం సరికాద న్నారు. అవసరమైతే న్యాయస్థానాలకు నార్కో అనాలసిస్ పరీక్ష లకు అనుమతిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా పనిచేస్తున్న రామోజీరావు, రాధా కృష్ణ, సునీతమ్మ అండగా నిలుస్తున్నా రంటూ షర్మిలమ్మ మాట్లాడుతోందని, వివేకానందరెడ్డి హత్యకేసులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని ఇరికించే ప్రయత్నంలో ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలకు సునీత మాటలు సహాయం చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రిపై చంద్రబాబు చేస్తున్న అసత్య ఆరోపణలకు డైరెక్టుగా షర్మిలమ్మ, సునీతమ్మ మద్దతు పలుకు తున్నారని, నేనే హత్య చేశానంటున్న దస్తగిరిపై సునీతమ్మ ఎటువంటి మాటలు మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. వీరందరి అండదండలతో దస్తగిరి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. కౌన్సిలరు రాజశేఖర్, వైఎస్ మనోహర్‌రెడ్డిలపై దస్తగిరి ఆరోపణలు ఎంతవరకు సబబు అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి బద్ద శత్రువులు అయిన అందరినీ సహాయం కోరుతూ షర్మిలమ్మ ముందుకు వెళ్లడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలరు కోడిరమణ, జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిషోర్, చంద్రమౌలి, కౌన్సిలర్లు రాజశేఖర్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.











## 28 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**రైల్వేకోడూరు, అర్బన్,మార్చి 04, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా పరిధిలో 28 ఎర్రచందనం దుంగలతో పాటు టాటా మెగా ఎక్సెల్ లగేజీ వ్యాను,మోటారు సైకిళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబం ధించి ఇద్దరు స్మగ్లర్లును అరెస్ట్ చేయ గా, పరారీలో ఉన్న మరొకరి కోసం గాలిస్తు న్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ చెందుబాబు ఆధ్వర్యంలోని రైల్వేకోడూరు సబ్ డివిజన్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ రాఘవేంద్ర టీమ్ ఆదివారం అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గువ్వలచెరువు సెక్షన్ కూబింగ్ చేపట్టారు. సోమవారం తెల్లవారు జామున సురబీ ఫారెస్ట్ బీటు పరిధిలోని హిందుకూరవాండ్ల పల్లి-తూముకుంట మెయిన్‌రోడ్డుపై వాహనా లు తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో అక్కడకు చేరుకున్న లగేజీ వాహనం టాస్క్ ఫోర్స్ సిబ్బందిని చూడగానే వాహ నాన్ని తిప్పుకుని వెళ్లే ప్రయత్నం చేశారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు వెంటపడటంతో వాహనాన్ని వదిలి పారిపోతుండగా,వారిలో ఇద్దరిని పట్టుకున్నారు. వారిపి గాలివీడు మండలా నికి చెందిన పచ్చిపాల యోగీశ్వర నాయుడు, ఇర్రిపెద్దినాయుడుగా గుర్తిం చారు. మరో వ్యక్తి పారిపోగా అతని కోసం గాలిస్తున్నారు. వాహనంలోని 28 ఎర్రచందనం దుంగలను, మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసు కున్నా రు. ఈ కేసును తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. కేసును సీఐ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నా మన్నారు.




# నేటి నుంచి అత్తిరాలలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

## వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యే, జడ్‌పి చైర్మన్

**రాజంపేట అర్బన్ మార్చి 3. ప్రభాతవార్త**



జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన అత్తిరాల త్రేతేశ్వరస్వామి శివరాత్రి బ్రహ్మోత్స వాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు బ్రహ్మోత్స వాల వాల్ పోస్టర్లను రాజ్య సభ సభ్యులు మేడా రఘు నాథరెడ్డి ఎమ్మెల్యే మేడా మల్లికా ర్జున రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. అత్తిరాల ఛైర్మన్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రహ్మోత్స వాలు అంగరంగవైభవంగా నిర్వహించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

# కేంద్రం అనుసరించే స్థాయికి సంక్షేమ పథకాలు

## ఎంపీ మేడా రఘునాథరెడ్డి

**రాజంపేట అర్బన్ మార్చి 3. ప్రభాతవార్త**



రాష్ట్రంలో విద్య, వైద్యం, సచివాలయ వ్యవస్థలు కేంద్ర ప్రభుత్వం కూడా అనుసరించే స్థాయికి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇడి పాలెంలో రూ80 లక్షల వ్యయంతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన ఎమ్మెల్యే మేడా మల్లి కార్జున రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యా రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న విదానం ఆదర్శప్రాయంగా మారిందన్నారు. ఆంగ్ల విద్యాబోధనలతో పాటు నాడు-నేడు పనులు ఆదర్శంగా నిలిచాయన్నారు. వైద్యరంగంలో అర్మన్ హెల్త్ సెంటర్లు, మొబైల్ వైద్యం ఇతర రాష్ట్రాలకు మోడల్‌గా మారాయన్నారు. వాలంటరీ వ్యవస్థ దేశ వ్యాప్తంగా మన్ననలు పొందిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి గెలుపొందితే అ పథకాలన్నీ కొనసాగే అవకాశ ముందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, వైస్‌ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్లు వెంకటరమణారెడి , నవీన్ కుమార్, లక్ష్మినారాయణ, జెసిఎస్ కన్వీనర్ రమణ, పసుపులేటి సుధాకర్

# రైతులకు అందుబాటులో ఉండాలి

## మండల వ్యవసాయ అధికారి ఎం.వెంకట కృష్ణారెడ్డి

**ముద్దనూరు, మార్చి 04, ప్రభాతవార్త**



ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారం కార్యాలయంలో సోమవారం క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో పంట నమోదు ప్రక్రియ, ఈకేవైసి ప్రక్రియ అనం తరం గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని, పంట నమోదు వివరాలు సామా జిక తనిఖీ కొరకు ఆర్బీకేల్లో జాబితాను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి తెలిపారు. పంట నమోదు జాబితాలో సాగు వివరాలు ఏమైనా తప్పు ఒప్పులు ఉంటే సరి చేయాలని కోరారు. పంట కోత ప్రయోగాలు దిగుబడి వివరాల ఫార ములు తన కార్యాలయంలో అందజేయాలన్నారు. అందరు సమిష్టి కృషితో పని చేయడం వల్ల సకాలంలో పంట నమోదు, ఈకేవైసి ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో రబీ సీజనుకు గాను మొత్తం 1646 మంది రైతుల పొలాల్లో 3955 ఎకరాల్లో ఆర్బీకే సిబ్బంది పంట నమోదు చేశారని, అలాగే 1638 మంది రైతులకు 3925 ఎకరాలకి ఈకేవైసి ప్రక్రియ పూర్తి చేశారని తెలిపారు. మండలంలో 99.51శాతం ఈకేవైసి ప్రక్రియ పూర్తయిందని, అలాగే ఈకేవైసి పెండింగ్‌లో ఉన్న రైతుల వివరాలు కూడ ఆర్బీకేల్లో అందు బాటులో ఉంచాలని కోరారు. ఆర్బికే సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సకాలంలో సేవలు అందించాలని సూచించారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

**ముద్దనూరు, మార్చి 04, ప్రభాతవార్త**

మతిస్థిమితం సరిగా లేని ఓ వ్యక్తి ముద్దనూరు మండలం కోడిగుండ్లపల్లి గ్రామ సమీపంలో మృతి చెందినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. సీఐ వివరాల మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి రెండు నెలల క్రితం కోడిగుండ్ల పల్లె సమీపంలోని యేసు కరుణాలకు వచ్చినట్లు తెలిపారు. సుమారు పది రోజుల నుండి ఆశ్రమం నుండి కనిపించకుండా పోయినట్లు తెలిపారు. గండికోట జలాశయంకు వెల్లే మార్గంలోని పెద్ద వంక వద్ద గొర్రె కాపరులు కుళ్లిపోయిన మృతదేహాన్ని గుర్తించారు. ఏసు కరుణాలయం మేనేజర్ ఘటన స్థలాన్ని పరిశీలించగా బీహార్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఆర్డీఓ ఆదేశాలు అమలు చేయాలి

**దువ్వూరు, మార్చి 04, ప్రభాతవార్త**



మండల పరిదిలోని కృష్ణం పల్లె గ్రామంలో విడాకుల వెంకట రమణ అనే వ్యక్తికి జమ్మలమడుగు ఆర్డీఓ భూమి విశయంలో ఆదేశాలు జారీ చేశారని వాటిని వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వివిధ సంఘాలు ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెలితే కృష్ణం పల్లె గ్రామానికి చెందిన వెంకటరమణ కుటుంబానికి 1989లో ఒక ఎకరా 10సెంట్లు డీకేటి పట్టాను మంజూరు చేశారు. అయితే ఆ భూమిని బోధనపు గుర్రమ్మ శ్రీనివాసులు అక్రమంగా అసైన్‌మెంట్ కమిటీ జరగకుండా 20ఎకరాలు కలిగిన గుర్రమ్మ కుటుంబానికి దళిత వర్గానికి చెందిన వెంకటరమణ పొలాన్ని అక్రమ మార్గం ద్వారా డీకేటి పట్టా, పట్టాదారు పాస్ పుస్తకం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారన్నారు. సమస్యను స్థానిక తహసీల్దార్, ఆర్డీఓ జిల్లా కలెక్టర్‌కు విన్న వించగా ఈ సమస్యపై జమ్మలమడుగు ఆర్డీఓ విచారణ జరిపి అక్రమమార్గంలో బోధనపు గుర్రమ్మ కుటుంబం డీకేటి పట్టా పొందారని 20ఎకరాలు కలిగి ఉన్న వారికి డీకేటి ఇవ్వడం సమంజసం కాదని పేర్కొన్నారు. 2005 పీఓటీ చట్టం ప్రకారం పూర్వపు హక్కుదారులు వెంకటరమణ కుటుంబానికి కేటాయించాలని గుర్రమ్మ పేరును తొలగించాలని ఆర్డీఓ ఆదేశించారు. ఆయన ఆదేశాలను 40రోజులు అయిన అమలు చేయకపోవడంతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ ఉమారాణి లబ్దిదారునితో మాట్లాడుతూ వారం రోజుల్లో దీనిపై విచారణ జరిపి న్యాయం చేస్తామని అన్నారు.

# నేడు ఆటల పోటీలు

**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**



స్థానిక ఎన్జీఓ హోంలో ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీఓలు, ప్రొద్దుటూరు ఉమెన్ వింగ్ ఆధ్వర్యంలో మార్చి 8వ తేది జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలను ఎన్జీఓస్ ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి ప్రారంభించారు. 5వ తేది సాయంత్రం 4గంటలకు ఎన్జీఓ హోమ్‌లో పోటీలు ఉంటా యని, విజేతలకు 8వ తేది బహుమతులు ప్రధానం చేయడం జరుగునని, తాలూకా పరిధిలోని మహిళా ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కేకే రఘురామిరెడ్డి, కార్యదర్శి విమెన్ వింగ్ చైర్మెన్ జయమ్మ, సుజాత, కన్వీనర్లు పాల్గొన్నారు.

# రానున్న సార్వత్రిక ఎన్నికలపై గ్రామ సభ

**ముద్దనూరు, మార్చి 04, ప్రభాతవార్త**



ముద్దనూరు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రానున్న సార్వత్రిక ఎన్నికలపై సీఐ దస్తగిరి గ్రామ సభ నిర్వహించారు. ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్ ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి రానున్న సాధారణ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ముఠా కక్షలు మాని శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని వివరించారు. ఎవరైన ముఠా గొడవలకు ప్రోత్సహించిన, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముద్దనూరు మండలంలోని ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, ఆంజనేయులు, స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

## టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 04, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 35వ వార్డులోని విజయ నగరం వీధి మోటు ప్రాంతంలో నిర్వహించిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెల్లి తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 04, ప్రభాతవార్త**



రాష్ట్రంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా జగన్‌తోనే సాధ్యం అని పేద కుటుంబాలు బాగుపడాలంటే జగన్ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తమపై ఉం దని ప్రజలు హర్షం వ్యక్తం చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో వైసిపి ఇన్చార్జి నీలాపురం చాంద్‌బాష ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమని రాచమల్లు రమాదేవి కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మీడియాతో మాట్లాడుతూ జగన్ వెంటే జనం ఉన్నారు. అనడానికి 19వ వార్డులో మాకు దక్కిన ఆదరణే నిదర్శనం అన్నారు. జగన్ వెంట ఎలాంటి నాయకులు ఉన్నా జనం మాత్రం జగన్ వెంటే ఉన్నారని తెలిపారు. జగన్‌ను విభేదించిన నాయకులు రాబోయే ఎన్నికలలో పరాభారం తప్పదని తెలిపారు. తమ కుటుంబానికి జగన్ సంక్షేమ పథకాలతో మేలు జరిగి ఉంటేనే తిరిగి ఫ్యాను గుర్తు ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, వైసిపి నాయకులు చల్లపల్లి రాఘవరెడ్డి, స్థానిక నాయకులు శశి, రవి మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్ ది

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 04, ప్రభాతవార్త**



బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 75వ రోజు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి, యువ నాయకులు బచ్చల వీరప్రతాప్, స్థానిక మైనార్టీ నాయకులు అబ్దుల్ రసూల్, ఫరూక్, చాంద్‌బాష, రసూల్ గౌస్, రియాజ్, ఖాదర్ బాష, అజీస్, ఖలందర్, అఫ్రోజ్, నాయబ్, మౌలా, మహబుబ్‌బాషా, నూర్ మహమ్మద్, రాజుపాళెం మాజీ ఎంపీపీ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, తేదేపా పట్టణ మాజీ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, అరకటవేముల మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు,కాకుమాని ఆనంద్, యర్రన్న, తలారి పుల్లయ్య, పాములేటి నరసింహులు, శివాలయం మాజీ చైర్మెన్ పల్లా శంకరనారాయణ, మార్తల గురివిరెడ్డి, నక్కలదిన్నె సుబ్బారెడ్డి, శెట్టిపల్లె భాస్కర్‌రెడ్డి, రాజుపాళెం దస్తగిరి, వంగల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిద్దాం

## సంయుక్త కమీషనర్ శంకర్‌బాలాజి

**చాపాడు, మార్చి 04, ప్రభాతవార్త**



ఈనెల 8, 9 తేదీలలో అల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని దేవదాయ శాఖ సంయుక్త కమీషనర్ శంకర్ బాలాజి తెలిపారు. స్థానిక అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఆవరణంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో శివరాత్రి ఉత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, ఆరోగ్య, నీటి సరఫరా, ఎక్సైజ్, విద్యుత్, ఆర్టీసి అధికారుల తో మాట్లాడుతూ ఏ శాఖకు కేటాయించిన ఆ శాఖ అధికారులు వారి విధి నిర్వహణలో లోటుపాట్లు లేకుండా ఉత్సవాలు జరిగేందుకు కృషి చేయాలని తెలిపారు. మహిళలకు, పిల్లలకు త్రాగునీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లు, పారి శుధ్యంపై చర్యలు చేపట్టాలని తెలిపారు. బ్యారికేడ్స్ ఏర్పాటు, యుద్ధ ప్రాతిపదికన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. ఆర్టీసి అధికారులు పల్లెవెలుగు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. కార్య క్రమంలో ఈఓ శ్రీనివాసులు, చైర్మెన్ వెంకటసుబ్బారెడ్డి (ఉదయ్), తహసీ ల్దార్ భూషణం, ఎంపీడీఓ మహబూబ్ బీ, ఈఓపిఆర్డి రాధా కృష్ణవేణి, డాక్టర్ ఓబులేసుతో పాటు వివిధ శాఖల మండల అధికారులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# రూ.12లక్షలతో సిమెంటు రోడ్డు

**కమలాపురం, మార్చి 4, ప్రభాతవార్త**



పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి కి నోచు కోని అక్సా నగర్ (రైల్వేగేటు వద్ద) సిమెంటు రోడ్డును ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలతో కాంట్రాక్టర్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి రూ.12 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు వేశారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మంచినీటి సమస్యపై దృష్టి పెట్టాలి

**దువ్వూరు, మార్చి 04, ప్రభాతవార్త:**



మండలంలో ఎక్కడ మంచినీటి సమస్య రాకూడదని వచ్చిన వెంటనే ఆ సమస్యపై దృష్టి పెట్టి పరిష్కరించాలని ఎంపీడీఓ సుగుణ శ్రీ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవనంలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ చాలా గ్రామా లలో మంచినీటి సమస్య ఉందని తమ దృష్టికి వచ్చిందని దానిపై ఏఈ, సర్పంచ్‌లు, పంచాయతీ కార్య దర్శులు పరిష్కరించాలన్నారు. గృహ నిర్మాణం పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై సమీక్షించారు. గ్రామ పంచాయతీలలో ఎన్నికల నియమావళి పాటించాలని నోటిఫికేషన్ వచ్చిన వెంటనే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, ఫోటోలు, బ్యానర్లు ఎక్కడ కూడ ఉండరాదని అన్నారు. సమావేశంలో ఈఓపిఆర్డి శివప్రసాద్, ఏఈ ప్రసాద్, పంచాయతీ కార్య దర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించాలి

**దువ్వూరు, మార్చి 04, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన దువ్వూరులో వివిధ ప్రాంతాలలో మంచి నీరు సరిగా రావడంలేదని మూడు రోజులు అయిన నీరు రాక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్థులు సోమవారం స్థానిక సర్పంచ్ చంద్రాయుడుకు వినతి పత్రం అందజేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని మొద్దుపాళెం వీధి, వీరారెడ్డి పేట, కేసి కెనాల్ వైపు కృష్టియన్ వాడ ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువగా ఉందని దీనిని పరిష్కరించాలని సర్పంచ్‌ను కోరారు.

# అరాచక పాలనకు చరమగీతం : పుట్టా



**చాపాడు, మార్చి 04, ప్రభాతవార్త**

రానున్న ఎన్నికలలో ప్రజలు వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడనున్నారని మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. సోమవారం మండలంలోని చియ్యపాడు గ్రామ పంచాయతీ గుంత చియ్యపాడు గ్రామంలో పల్లె రామకృష్ణ, రాజా ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో అరాచక పాలనతో పాటు ఇసుక మాఫియా పెచ్చు మీరిందన్నారు. భావితరాలకు ప్రజలకు భయపడే నాయకులు కావాలని భయపెట్టే నాయకులు అవసరం లేదని తెలిపారు. అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. రానున్న ఎన్నికలలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహాశక్తి మేనిఫెస్టోలోని అంశాలు నెరవేరుస్తామని అదేవిధంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామాలలో స్మశానాలు ఏర్పాటు చేసి మంచినీటి బోర్ సౌకర్యం ఏర్పాటుచేస్తామన్నారు. ఈ ఏడాది కేసి కెనాల్‌కు నీరు లేక కాలువలు ఎండిపోయి కరువు తాండవిస్తోందన్నారు. ఈ సందర్భంగా గుంత చియ్యపాడు గ్రామంలో 50కుటుంబాలు వైకాపా నుండి టీడీలోకి చేరినట్లు తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే పొరంబోకు భూములకు హక్కులు కల్పిసామని హామీ ఇచ్చారు. కేసికి ఆయకట్టు అయిన రాజోలి ఆనకట్ట నిర్మాణం చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో మండలం టిడిపి అధ్యక్షులు అన్న వరం సుధాకర్ రెడ్డి, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు వైవి వెంకటసుబ్బారెడ్డి, టీఓపల్లె రవిశంకర్ రెడ్డి, నాగులపల్లె ప్రభాకర్ రెడ్డి, మిల్లు శ్రీను, హర్షవర్ధన్ రెడ్డి, సీతారాంపురం మధుసూధన్ రెడ్డి, నారపురెడ్డి, అక్బర్ సలీం, మస్తానయ్య పలు గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలపై పోలీసు అధికారులకు సూచనలు

**ప్రొద్దుటూరు క్రైం, మార్చి 4, ప్రభాతవార్త**



రాబోవు ఎన్నికలకు సంబంధించి ప్రొద్దుటూరు డీఎస్పీ సబ్ డివిజన్‌లోని ఆఫీసర్లకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఇంకా ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత పాటించాల్జిన జాగ్రత్తలు దానికి సంబంధించి చట్టం ప్రకారం పోలీసులు ఎలా ఉండాలో అలాగే ఎన్నికలకు సంబంధించిన సీ విజిల్, సువిధ, ఈఎస్‌ఎంఎస్ అనే యాప్‌ల గురించి, ఎస్ఎస్‌టీ ఎఫ్‌ఎస్‌టీలో ఉన్న పోలీసు సిబ్బంది యొక్క విధుల గురించి అవగాహన కల్పించారు.

# విజేతలకు బహుమతులు

**కమలాపురం, మార్చి 4, ప్రభాతవార్త**



కమలాపురంలోని సీఎస్ఐ మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో ప్రొద్దు టూరుకు చెందిన సుభాన్ లెవెన్ టీం విజేతగా నిలిచింది. వల్లూరుకు చెందిన పీసీ లెవెన్ టీం రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు మొదటి బహుమతిగా పుణ్యభూమి చారిటబుల్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్‌శర్మ రూ.50వేలు, 2వ స్థానం నిలిచిన జట్టుకు రూ.30వేలు వారికి ప్రదానం చేశారు.

# ఎస్వి సతీష్‌రెడ్డిని కలిసిన సంపత్‌కుమార్, చైతల్య

**కడప కార్పొరేషన్, మార్చి 4, ప్రభాతవార్త**



టీడీపీ నుంచి వైసీపీలో చేరిన శాసన మండలి మాజీ ఉప ఛైర్మన్ ఎస్వీ సతీష్‌రెడ్డిని కడప మార్కెట్ యార్డు డైరెక్టర్ పల్లెకొండు సంపత్ కుమార్, వైసీపీ మహిళా ప్రధాన కార్య దర్శి చైతల్య మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీలో సతీష్‌రెడ్డి చేరడం శుభ పరిణామమన్నారు.

# అవకాశం ఇస్తే కడపను అభివృద్ధి చేస్తా

**కడప కార్పొరేషన్, మార్చి 4, ప్రభాతవార్త**



కడప నియోజకవర్గానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగడానికి మాజీ డిప్యూటీ ఛైర్మన్ ఆరీఫుల్లా రంగం సిద్ధం చేసుకుంటున్నారు. నిన్న హైదరాబాదులో కాంగ్రెస్ మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామ చంద్రారావును కలిశారు. కడప నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఇవ్వా లని ఆరీఫుల్లా అభ్యర్థిం చామన్నారు. కడప నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్ఠానం తనకు టికెట్ కేటాయిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కడప నియోజకవర్గ పరిధిలోని రామకృష్ణనగర్, తిలక్‌నగర్, బీడీ కాలనీ, తారక రామనగర్, మృత్యుంజయ కుంట తదితర ప్రాంతాల్లో ఇప్పటికీ అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కడప నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని ఆరీఫుల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

# లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయండి

**పులివెందుల రూరల్, మార్చి 4, ప్రభాతవార్త**



సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 8న పులివెందులలో పర్యటించనున్నారని, ఆయన ప్రారంభించబోయే అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఎటువంటి లోటు పాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయరామరాజు సూచించారు. పులివెందులలో జరుగుతున్న మెడికల్ కాలేజి, వైఎస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్, తదితర నిర్మాణాలను సోమవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. సీఎం రానున్న దృష్ట్యా భద్రత, ఏర్పాట్లు, తదితర విషయాలపై అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు గణేష్, జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# సుందరయ్యనగర్‌కు నీటిసౌకర్యం కల్పించాలి : సిపిఎం

**మైదుకూరు మార్చి 4,ప్రభాతవార్త**



మైదుకూరు మునిపిపాలిటీ పరిదిలోని సుందర్యనగర్ కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలంటూ సిపిఎం మైదుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యా లయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎస్. ఎం షరీఫ్ మాట్లాడుతూ కాలనీలో దాదాపు 150 కుటుంబాలు ఆరు,ఎడు వందల మంది జీవనం సాగిస్తున్నారని ఇక్కడ నీటి సమస్య తీవ్రంగా 15రోజుల క్రితం ఆందోళన నిర్వహించిన సంధర్భంలో సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చిన అధికారులు ఇంతవరకు సమస్యను పరిష్కరించక పోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఎండాకాలం మొదలవడంతో తాగు నీటికి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బంది పదుతున్నారని చుట్టుప్రక్కల కాలనీలోకి వెళ్లి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని స్పదించాల్సిన అధికారులు స్పందించక పోవడం అన్యాయమని వెంటనే మునిసిపల్ కమీషనర్,ఏఈలు స్పందించి మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో కమీషనర్ కార్యాలయం ముందు ఆందోళన తీవ్ర తరం చేస్తామని హెచ్చరిస్తూ కమీషనర్ వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో సిపిఎం నాయకులు గురవయ్య, లక్ష్మీదేవి, బీబీ, లక్ష్మీ, పుల్లయ్య, కొండయ్య పాల్గోన్నారు.

# ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, గురువులను దైవసమానంగా గౌరవించాలి

**రాజుపాళెం, మార్చి4, ప్రభాతవార్త**



ప్రతి విద్యార్థి కన్నతల్లి తండ్రులను వారితోపాటు విద్యను భోధించు గురువులను దైవసమానంగా గౌవించటంతోపాటు నమస్కరించి వారి దీవెనలు పొందితే జీవి తంలో తప్పక అనుకున్నది సాధించి తీరు తారని జిల్లా సమగ్రశిక్షా అధికారి అంబవరం ప్రభాకరరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన రాజుపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల పరిధిలోని అన్ని పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు, విద్య గురించి ప్రేరణ కార్యక్రమం ఎంఇఓ క్రిష్టపర్, రామస్వామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన అంబవర ప్రభాకరరెడ్డి విద్యార్థులకు విద్య,పరీక్షల గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆత్మవిశ్వాసం, నమ్మకంగా ధైర్యంతో పరీక్ష లకు వెళ్ళాలని పరీక్షల సమయంలో అవలంబించవలసిన మెళుకువలను వివరిం చారు. ప్రతి విద్యార్థి మంచి స్థానంలో ఉండాలని వారిని కన్నవారి కలను నెర వేర్చాలని తెలిపారు. పరీక్ష సామాగ్రి అట్ట, పెన్ను, పెన్సిల్ రబ్బరు,పెన్సిల్ బర్మాలను విద్యార్థికి ఆయన సొంత ఖర్చుతో పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీలో ధర్నాకు దిగిన ట్రాక్టర్స్,టిప్పర్ల డ్రైవర్లు



**సిద్ధవటం,మార్చి 04,ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం వంతాటి పల్లె గ్రామపంచాయతీ పెన్నా నది ఇసుక రీచ్ నందు సోమవారం వాహనదారుల డ్రైవర్లు ధర్నా చేప ట్టారు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ధర లు తగ్గించామని చెప్పుతున్న అద నంగా డబ్బులు వసూలు చేస్తున్నారని డ్రైవర్లు సమ్మెకు దిగారు ఒక ట్రాక్టర్ ఇసుక ధర ప్రభుత్వ ధర నిర్ణయించిన ప్రకారం బిల్లులో 2,370 రూపాయలు తీసుకుంటూ అదనంగా 500 డబ్బులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని రౌడీ రాజ్యాంగా చలామణి చేస్తున్నారని సామాన్య ప్రజలకు ఇసుక అందడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు వాహనాలు కంతులు కట్టలేక అవస్థలు పడుతూ ఉంటే ఇసుక మాఫియా చెలరేగి పోతుందని బిల్లు పైన ఉన్న రేటు తీసుకోకుండా అదనంగా టాక్స్ డబ్బులు అడుగుతున్నారని రౌడీయిజం, చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రోడ్ల మెయింటినెన్స్ అని,రోడ్డుపై నీళ్ల చల్లుతున్నామని అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారి ఇటువంటి కాంట్రాక్టర్ వ్యవస్థలు మాఫీయా చేస్తున్నారని టిప్పర్ పైన అదనంగా 1500 రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్నారని డ్రైవర్లు సమ్మె చేపట్టారు.

# అవినాష్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

## జడ్పిటీసీ శివ ప్రసాద్ రెడ్డి

**చక్రాయపేట మండలం,మార్చి 04,ప్రభాతవార్త:**



రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి లక్షా పై చిలుకు మెజార్టీతో పాటు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి 4 లక్షలు మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చక్రాయపేట జడ్పిటీసీ శివ ప్రసాద్ రెడ్డి అన్నారు.సోమవారం చక్రాయపేట మండలంలోని యర్రగుడి, హరిజన వాడలో గడప గడపకు కార్యక్రమాన్ని జడ్పీటీసీ శివ ప్రసాద్ రెడ్డి నిర్వహించారు. గడప గడపుకు కార్యక్రమంలో యర్రగుడి,హరిజనవాడలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని ప్రజ లకు జడ్పిటీసీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిజనవాడలో ఉన్న నీటి సమస్యను కూడా వైకాపా ప్రభుత్వం తీర్చిందని చెప్పారు.ప్రజలందరూ వైకాపా వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు.ఈ ఎన్నికల్లో గతం కంటే సిఎం జగన్ రెడ్డికి,ఎంపి అవినాష్ రెడ్డిలకు మరింత భారీ మెజార్టీ వస్తుంని చెప్పారు. సిఎం జగన్ రెడ్డి పాలనలో చక్రాయపేట మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్దే లక్ష్యంగా వైకాపా పాలన కొనసాగిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ హరి, ఎంపిటిసి గఫూర్,వైకాపా నేతలు రామాంజనేయురెడ్డి, సిద్ధారెడ్డి, ధనుంజయరెడ్డితో పాటు వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**ఖాజీపేట, మార్చి 04, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ఖాజీపేటలోని టీచర్స్ కాలనీలో రాజ్‌కుమార్(28) అనే వ్యక్తి ఉరి వేసుకొని మృతిచెందాడు. వివరాల మేరకు రాజ్‌కుమార్ సోమవారం ఉదయం భార్యభర్త గొడవపడి భార్యను పుట్టింటికి పంపి సాయంత్రం ఉరి వేసుకొని మృతిచెందాడు. ఇతనికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

# ఎస్సీల స్థలాలు కబ్జాకు గురికాకుండా చూడాలి

బద్వేలు అర్బన్, మార్చి 04 ప్రభాతవార్త :



మండలంలోని చెన్నంపల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 1580/ ఎ నందు ఉన్న ఎస్టీల స్థలాలు కబ్జాకు గురికాకుండా చూడాలని ఆర్డీవో కార్యాలయ ఏవోకు సోమవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆ సందర్భంగా ఆపార్టీ అధ్యక్షులు గౌస్‌పీర్ మాట్లాడుతూ ఎరుకల కులానికి చెందిన 20 కుటుంబాలకు 2013న పై సర్వేనంబరులో పట్టాలు మంజూరు కాగా ఈ మధ్యన వచ్చిన కొంతమంది అనధికారికంగా గుడిసెలు నిర్మించి ఎస్టీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కొంతమంది అగ్రకుల స్థులు ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని, అలాగే వారిపై ఎస్సీలను ఉసిగొల్పి ఇరువురికి తగాదాలు సృష్టిస్తున్నారన్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

# శివరాత్రి స్పెషల్ బస్సులు ఏర్పాటు

బద్వేలు అర్బన్, మార్చి 04 ప్రభాతవార్త :

ఈ నెల 8వ తేదిన మహా శివరాత్రిని పురస్కరించుకుని బద్వేలు డిపో నుంచి పలు శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివభక్తుల సౌకర్యార్థం ఈ నెల 7వ తేది అనగా శివరాత్రి ముందు రోజు మధ్యాహ్నం నుండి 9వ తేది వరకు బస్సులు నడపనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా లంకమలకు 22 బస్సులు కేటాయించగా టికెట్ 85 రూపాయలుగాను, బ్రహ్మంగారిమఠం 4 బస్సులు, టికెట్ ధర రూ.50లు, మల్లెంకొండకు 4 బస్సులు టికెట్ ధర రూ.80లు, నారాయణస్వామి మఠం 3 బస్సులు టికెట్ ధర 90 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# 53వ జాతీయ భద్రతా దినోత్సవం

## వారోత్సవాలు డాక్టర్ ఎంఆర్ ఆర్టీపీపీలో ప్రారంభం

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 4, ప్రభాతవార్త:



53వ జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా సోమవారం వారోత్సవాలను డాక్టర్ ఎంఆర్ ఆర్టీపీపీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ భద్రతా దినోత్సవ చరిత్ర గురించి చీఫ్ ఇంజినీర్ టి.నాగరాజు మాట్లాడుతూ పని ప్రదేశాలతో సహ జీవితంలోని వివిధ అంశాలలో భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి భారతదేశంతో సహ అనేక దేశాల్లో జాతీయ భద్రతా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. దేశంలో ఏటా మార్చి 4వ తేదీ జాతీయ భద్రతా దినోత్సవం జరుపుకుంటామన్నారు. భద్రతా అవగాహనను ప్రోత్సహించడం, ప్రమాదాలను నివారించడం గురించి వివరించారు. అలాగే ఉత్సాదకతను పెంచడంపై, నిబంధనలకు అనుగుణంగా నడుకునే తీరును,అత్యవసర సంసిద్ధత గురించి తగు సూచనలు, సలహాలు చేశారు.కార్యక్రమంలో సీనియర్ పర్యవేక్షణాధికారులు సోమశేఖర్‌రెడ్డి, రవికుమార్, పద్మావతి, డీఈఎఫ్ఎం సిద్దయ్య, సేఫ్టీ అధికారి సంతోష్, ఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాధాకృష్ణ, ఆర్ఐ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలువురు టీడీపీలో చేరిక

రామాపురం, మార్చి 4, ప్రభాతవార్త:



మండలంలోని సరస్వతిపల్లి గ్రామం హరిజనవాడకు చెందిన పలు కుటుంబాలు తెదేపాలో చేరారు. టీడీపీ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం నాయకుడు టీడీపీ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటిలోని తెదేపా కార్యాలయం వద్ద సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరడంతో వారికి ఆయన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గడికోట భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ 45 రోజుల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని చంద్రబాబునాయుడు సీఎం అవుతారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి గెలుపొందడం ఖాయమన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు గడికోట అనంతరెడ్డి, దేగల శివయ్య, చెన్నూరు అన్నయ్య, వెంకట సుబ్బయ్య, బసిరెడ్డి రాజారెడ్డి, పెంచలయ్య, సాన సోమనాదం, చెమినేని ప్రభాకర్, దేగల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ధైర్యంగా మన ఓటు మనమే వేసుకుందాం

## – జనరల్ బాడీలో బూత్ కమిటీలకు శిక్షణ

బి.కొత్తకోట, మార్చి 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును పోలింగ్ బూతులో ధైర్యంగా వేసుకొని తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవాలని తంబళ్లపల్లె తెదేపా అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సూచించారు. సోమవారం ములకల చెరువు తెదేపా కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల క్లస్టర్, యూనిట్, బూతు కమిటీ ఇన్‌ఛార్జిలు, మండల పార్టీ కన్వీనర్లు, మాజీ మండల కన్వీనర్లు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకుల సహకారంతో తెదేపా మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రతి గడపకు తెలియజేయాలని అదే విధంగా వైకాపా పాలనలో జరిగిన ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి,అక్రమాలు, భూ దందాలు, మైనింగ్ మాఫియా, పేదల భూములు ఆక్రమణ, అక్రమ కేసులపై ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు భయపడకుండా తమ ఓటును ధైర్యంగా వేసుకో వాలని ఒక వేళ మీ ఓటు లిస్టులో లేకపోయినా వార్ లిస్టులో పేరఉ గల్లంతైన ఓటరు కార్డు లేదా ఆధార్ కార్డు చూపి ఎన్నికల నియమావళి సెక్షన్-49ఏ నిబం దనతో చాలెంజ్ ఓటును వేసుకోవచ్చన్నారు. అనంతరం తంబల్లపల్లె నియోజకవ ర్గంలోని ఆరు మండలాల క్లస్టర్ యూనిట్, బూతు కమిటీ ఇన్‌ఛార్జిలు, మండల కన్వీనర్లు, మాజీ కన్వీనర్లు, అనుబంధ విభాగాల వారికి నిపుణులతో శిక్షణ తరగతులు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఈ కమిటీ సభ్యులు చేయాల్సిన విధి విధానాలు, ఆచరణ మార్గాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.కార్యక్రమాల్లో నియోజకవర్గంలోని మండలాల తెదేపా, జనసేన పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికను వేధించిన మైనర్ బాలునిపై కేసు నమోదు

బి.కొత్తకోట, మార్చి 4, ప్రభాతవార్త:

బి.కొత్తకోట మండలం బైపాస్ రోడ్డులో నివాసం ఉంటున్న ఓ బాలికను బి.కొత్తకోట మండలం పీటీఎం రోడ్డుకు చెందిన గణేష్(17) ఆ బాలికను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసి శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పెడుతున్నాడని అతని వద్ద నుంచి తప్పించుకొని వచ్చి సోమవారం బి.కొత్తకోట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ విషయమై కొత్తకోట ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గణేష్‌ని జువైనల్ బోర్డు తిరుపతికి పంపినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లల నడవడికపై ఆరా తీసి ఓ కంట కనిపెట్టి సక్రమమైన మార్గంలో నడిచేలా చూసుకోవాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు.

# స్వేచ్ఛాయుత, ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా జిల్లా పోలీసు అధికారుల పల్లె నిద్ర

– శాంతిభద్రతల పరిరక్షణ; అసాంఘిక శక్తుల ఆట కట్టించడమే లక్ష్యం

– జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్






కడప క్రైం, మార్చి 4, ప్రభాతవార్త:

శాంతి భద్రతల పరిరక్షణ, స్వేచ్ఛాయుత, ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పల్లె నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని పోలీసు యంత్రాంగం మొత్తం భాగస్వాములయ్యేలా కార్యాచరణను రూపొందించారు. ఇందులో భాగంగా అసాంఘిక శక్తుల ఆట కట్టించడంతో పాటు ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ ఆయా గ్రామాల్లో ప్రజలకు గ్రామ సభలు నిర్వహించి ఎన్నికలపై ఎస్పి నుంచి ఉన్నత స్థాయి పోలీసు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రోజుకో పల్లె గ్రామ సభ నిర్వహించి గ్రామస్థులతో విస్తృతంగా చర్చిస్తారు. అలాగే గ్రామాల్లోని సమస్యలను కూడా తెలుసుకుంటారు. గ్రామంలో అసాంఘిక శక్తులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. గ్రామాల వారీగా డేటాను సేకరించి నమోదు చేసుకుంటారు.

# కార్యకర్తల సమావేశంలో నిస్సార్‌అహ్మద్ జోష్

రామసముద్రం, మార్చి 4 ప్రభాతవార్త :



మండలంలోని మినికి కళ్యాణ మండపంలో వైసిపి కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఆయన ప్రసంగించగానే పలువురు లేచి సలాం నిస్సార్ భయ్యా అంటూ నినాదాలు జోరందుకొన్నాయి. దీంతో ఆయన మరింత జోష్‌గా ప్రసంగించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని అఖండ మెజార్టీతో గెలిపించి మన జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేనగా నన్ను గెలిపించుకోవాలని కార్యకర్తలకు, ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటికి అర్హత కలిగి, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తున్న జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలన్న ఆశయంతో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. రామసముద్రం మండలంలో నాకెంతో భలమైన క్యాడర్ ఉందని నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మండలాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి కుసుమకుమారి, సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, జయరామిరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, మినికి సుబ్బారెడ్డి, బిసి నాయకులు గెవన్న, దొడ్డిపల్లె ఆనంద, గుండ్లపల్లె గోపినాథ్‌రెడ్డి, నరసాపురం రవి, రెడ్డివీరేగౌడు, సర్దార్‌బాషా, నందకిశోర్‌రెడ్డి, ఈశ్వర్, రెడ్డప్ప, క్రిష్ణప్ప, నారాయణస్వామి, భాస్కర్, రాజన్న పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలతో వచ్చిన అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలి

రాయచోటి, మార్చి 4, ప్రభాత వార్త :



జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో సమస్యలతో వచ్చిన అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెసితో పాటు డిఆర్ఓ సత్యనారాయణ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులకు సంబంధించి అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్, ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. స్పందన ద్వారా తంబళ్లపల్లె నుండి పి. కరీముల్లా తన భూమి ఆక్రమణకు గురైయిందని, వీరబల్లి మండలం మట్లి గ్రామానికి చెందిన గంగాధర్ తన పట్టా భూమి సమస్య, ఓబులవారిపల్లెకు మండలం చిన్నఓరంపాడుకు చెందిన పి. సుభాషిని వ్యవసాయ భూమి పక్కా భూ ఖాతాలో నమోదు చేయాలని అర్జీ ఫిర్యాదులు చేసుకొన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్ మార్క్ ఉండే వస్తువులను మాత్రమే వాడండి

– జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి

రాయచోటి, మార్చి 4, ప్రభాత వార్త :



బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్ మార్క్ ఉండే వస్తువులను మాత్రమే గ్రామ పంచాయతీలలో కొనుగోలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి జిల్లా ప్రజల కు సూచించారు. మండల ప రిషత్ కార్యాలయం రాయచోటి నందు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం బి. కొత్తకోట, గాలివీడు, చిన్నమండెం, చిట్వేల్, మధ్యాహ్నం నుంచి కలికిరి, కలకడ, కెవిపల్లె, గుర్రంకొండ మండలాలకు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ బిఐఎస్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలో ప్రజల అవసరాల కోసం కొనుగోలు చేసే సిమెంటు, స్టీలు, వ్యవసాయ, పనిముట్లు, స్టేషనరీ, ఎలక్ట్రికల్ కేబుల్స్, పివిసి పైప్స్, మాస్కులు, గ్యాస్ స్టవ్, ప్రెజర్ కుక్కర్ తదితర వస్తువులకు తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్ వుండే వస్తువులను కొనుగోలు చేయాలని సూచించారు. వస్తువుల కొనుగోలు, వ్యాలిడిటీ తదితర ముఖ్యమైన అంశాలను బిఐఎస్ కేర్ మొబైల్ యాప్ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారితో పాటు ఎపిఎస్ఐఆర్‌డి రిసోర్స్ పర్సన్స్, డివిజనల్ పంచాయతీ అధికారి రాజంపేట, మదనపల్లె వారు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సు 7.03.2024వ తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయం రాయచోటి నందు నిర్వహించబడును. జిల్లా కలెక్టర్ వారి జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఆయా మండలాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు హాజరై శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరారు.

# పోలియో చుక్కలతో అంగవైకల్యం దూరం

## అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ కె.వి.ఎం.ఎన్. అనిల్‌కుమార్



బద్వేలు, మార్చి 04 ప్రభాతవార్త :

ఈరోజు బద్వేల్ మండలం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారి పల్లె పరిధిలోని సురేందర్ నగర్ ప్రైవేట్ హాస్పిటల్ పద్మావతి నర్సింగ్ హోమ్, పట్టణ ఆరోగ్యం కేంద్రం గాంధీనగర్ సందర్శించి ఇంటింటికి జరుగు పోలియో పల్స్ కార్యక్రమం పర్యవేక్షించడమైనది. డాక్టర్ అనిల్ కుమార్ అడిషనల్ డైరెక్టర్ వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు రెండు పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యాన్ని అరికట్టవలసిన ఆవశ్యకత ఎంతైనదని పేర్కొనడమైనది, నిన్నటి రోజు వేయవలసిన జ్వరము కారణంగా పోలియో చుక్కలు వేయలేకపోవటం వలన అటువంటి పిల్లలను గుర్తించి ఎక్స్ మార్క్ పెట్టిన ఇంటిలో పిల్లలను గుర్తించి ఈరోజు స్వయంగా వారికి పోలియో చుక్కలు వేయడమైనది, ప్రైవేట్ పద్మావతమ్మ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ను సందర్శించి ఆరోగ్యశ్రీ ఆమలు ఆరోగ్య ఆసరా, జననీ సురక్ష యోజన పథకం, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథ గురించిార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మల్లేష్ డాక్టర్ జె.వినయ్ కుమార్ డాక్టర్. శ్రీనివాసులు డాక్టర్.శరత్ హెల్త్ ఎడ్యుకేటర్ బి. యంగయ్య, యు పి ఎహె ఓ ప్రసాద్, హెల్త్ సూపెర్వైసోర్ శివరాం రెడ్డి మరి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# మండిపల్లికి మెండుగా ఆదరణ

– కార్యకర్తలతో కళకళలాడుతున్న పార్టీ కార్యాలయం







రాయచోటిటౌన్, మార్చి 4, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ప్రజా ఆదరణ మెండుగా ఉంది దీంతో పార్టీ కార్యాలయం కార్యకర్తలతో కళకళలాడుతుంది. నియోజకవర్గంలోని రాంప్రసాద్‌రెడ్డి అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుంపులు గుంపులుగా వస్తూ రాంప్రసాద్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేయడం అభినందనలు తెలుపుతున్నారు. రాయచోటి పట్టణం 5,6, 34 వార్డుల్లోని మైనార్టీ కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు బొగ్గుల బాష, ఖాదర్ మోదీన్, బాబయ్య తదితరులు పార్టీ కార్యాలయానికి వచి రాంప్రసాద్‌రెడ్డికి సంఘీభావం తెలిపి తెలుగుదేశం పార్టీ గెలుపును కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కొత్తపల్లిలోని మైనార్టీ మహిళా నాయకురాలు గీతాబీడి స్వగృహంలో కలిసి తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని రాంప్రసాద్‌రెడ్డి కోరారు. మీకు సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులందరినీ తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. రాంప్రసాద్‌రెడ్డి పట్టణంలోని పలువురు వైసిపి అసమ్మతి నేతలను వ్యూహాత్మకంగా కలుస్తూ పావులు కదుపుతున్నారు. ఎలాగైనా విజయం సాధించే దిశగా రాంప్రసాద్‌రెడ్డి భారీ ఎత్తున పాగా వేస్తున్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి రాయచోటి రూపురేఖలు మారుస్తానని ముఖ్యంగా శాశ్వత పథకాలకు ప్రాధాన్యత ఇస్తానని రాంప్రసాద్‌రెడ్డి ఓటర్లకు తెలియజేస్తున్నారు. తన అనుచర గణాన్ని కూడా పక్కన పెట్టి కార్యకర్తలను కలుస్తూ వారి మనోభావాలను తెలుసుకుంటున్నారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో రాయచోటిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎరగవేయాలనే ఉద్దేశంతో రాంప్రసాద్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారు.

# పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా జరగాలి

– డిఇఓ శివప్రకాశ్‌రెడ్డి

రాయచోటి, మార్చి 4, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా మార్చి నెల 18వ తేదీ నుండి జరిగే 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి, తిరుపతి ఉప విద్యాశాఖ అధికారి ఆనంద్‌రెడ్డి, మదనపల్లె ఉప విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం, ఏడి ప్రసాద్‌బాబు, డిసిఐబి సెక్రెటరీ నాగమునిరెడ్డి, ఎంఓ సుంకర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షలు నిర్వహింబోతున్న ఛీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతికి ఏడు పేపర్లు మాత్రమే కలవు, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ ఒక్కొక్కటి 50 మార్కులకు ఉంటాయని, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా విద్యార్థులందరూ స్వేచ్ఛగా భయం లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి సెంటర్‌లోను, ఫ్యాన్లు, లైట్లు, డస్కులు ఉండేరకంగా చూడాలని తెలిపారు. తిరుపతి ఉపవిద్యశాఖ అధికారి ఆనందరెడ్డి మాట్లాడుతూ ఈసారి పదవ తరగతి పరీక్షల ప్రశ్న పత్రాలు సీరియల్ నెంబర్ కలిగి ఉంటాయి, ఏ విద్యార్థికి ఏ సీరియల్ నెంబరు వచ్చింది తెలుస్తుంది కావున ఏ పేపర్ అయినా బయటికి వస్తే ఆ పేపరు ఏ విద్యార్థికి చెందినది అని సులభంగా తెలుసుకోవచ్చు కావున పిల్లలు ప్రశ్నాపత్రాలు బయటకు పంపడకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. డిపార్ట్‌మెంటల్ అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రభుత్వం వారి ఆదేశానుసారం విద్యార్థులకు సమయానికి ప్రశ్నాపత్రాలు చేరురకంగా చూడాలని తెలిపారు. ఎస్ రామకృష్ణ, పవర్ పాయింట్ ప్రజెటేంషన్ ద్వారా మొత్తం పరీక్ష విధానాన్ని అందరికీ అవగాహన కలిగించారు.

# ప్రజల ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

– నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు – అదనపు ఎస్పి విబి రాజ్ కమల్

రాయచోటి, మార్చి 4, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లాలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం అర్జీలను పోలీసు అధికారులు సత్వరం పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తతీసుకొంటామని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పి విబి రాజ్ కమల్ హెచ్చరించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. 56 వచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదుదారులతో అడిషనల్ ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వీడియో కాన్ఫరెన్స్, టెలి కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

# వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకం అద్భుతం

మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి,



మైదుకూరు రైరల్,మార్చి 04,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సహాయ నిది కింద మంజూరు అయిన రూ.10 లక్షల చెక్కును మైదుకూరు మండలంలోని ముదిరెడ్డిపల్లె తాండలోని,బుక్కె క్రిష్టానాయక్ భార్య బుక్కె సాలమ్మ గారికి అందచేసిన మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకంలో ప్రస్తుతం రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలకు పెంపు చేయడం అద్భుతమని,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని అన్నారు.పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేద వాడిని ఆదుకోవడానికి ఆరోగ్య శ్రీ పథకం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేదప్రజలకు ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.దింగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ని గత పాలకుల నిర్లక్ష్యం చేస్తారని ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఆరోగ్యశ్రీకి పెద్దపీట వేస్తూ 1000 రూ దాటిన ప్రతి ఒక్కరికీ,అలాగే దాదాపుగా 3400 పైగా సేవలను ఆరోగ్యశ్రీ పథకం కిందకి చేర్చనున్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల లోపు వారికి ఆదాయం ఉన్న పేద,మధ్య తరగతి ప్రజలకు దాదాపు 80% మందికి పైగా ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ఇలాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండాలని ప్రజలు ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల ప్రజాప్రతినిధులు వై.యస్.ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోరగుడి, దొమ్మరనంద్యాలలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

జమ్మలమడుగు, మార్చి 4, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూఎష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. అలాగే మైలవరం మండలం దొమ్మరనంద్యాలలోని శివారెడ్డి కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సరస్వతమ్మ, జ్యోతమ్మలు పాల్గొని ప్రసంగిస్తూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లల పైబడిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు అందజేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం కింద పిల్లలకు స్కూలుకు పంపే తల్లికి ఎంత మంది పిల్లలుంటే ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున తల్లికి అందజేయడం జరుగుతుందన్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, పొన్నతోట మల్లికార్జున, మోరగుడి గ్రామం తెదేపా నాయకులు వెంకటరామ్‌రెడ్డి, దనుంజయ, గురుశేఖర్, పాండురంగడు, విశ్వనాథ్‌రెడ్డి, లక్కిరెడ్డి, బాలిరెడ్డి, సుబ్బారెడ్డి, జయరాంరెడ్డి, లక్ష్మీ, మునిస్వామి, చెన్నయ్య, ఇమ్మానియేల్, కిశోర్, సుభాన్, శివ, బాబా మొద్దీన్, శ్రీనివాసులు, కల్యాణ్, రాజు, మురళీ, లక్ష్మణుడు, శివుడు, ఆంజనేయులు, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యారెడ్డి





బద్వేలు అర్బన్, మార్చి 04 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, అధ్యక్షులు సుందరరామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి , వార్డు ఇన్‌చార్జి మాలే రామచంద్రారెడ్డి 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైసీపీ యువనాయకులు దేవసాని ఆదిత్యారెడ్డి , పలువురు వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో భగంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో బద్వేలు మున్సిపాలిటీ అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.130 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు చేశారని, ఇప్పటికి రూ.50కోట్లతో మున్సిపాలిటీలో అనేక చోట్ల సీసీ రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని, అలాగే నిరుద్యోగులకు సెంచరి పరిశ్రమ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు ఇంటివద్దకు వచ్చేలా వాలంటీర్ల వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదించాలని, బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థి సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 10వ వార్డులలో సీసీ రోడ్లు పనులు, మరి కొన్నిచోట్ల సీసీ రోడ్లతోపాటు డ్రైనేజీ కాలువ పనులు చేపట్టేందుకు కృషిచేస్తామన్నారు. గత టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధి మద్య తేడాను తెలిపి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారానికి వచ్చిన ఆదిత్యారెడ్డితో పాటు పలువురు నాయకులకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, తోట నాగేశ్వరరావు, సరిటాల మౌలాలి, గానుగపెంట రమేష్, భూమిరెడ్డి ఓబుళరెడ్డి,శ్రీనివాసుల రెడ్డి, యర్రంరెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు సమ్మె కాలపు వేతనాలు పెండింగ్ బిల్లులివ్వాలి

– కన్వీనర్ నాగేశ్వరమ్మ

రాయచోటి, మార్చి 4, ప్రభాత వార్త :



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలతో జనవరి నెల 22న చర్చల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన అంశాలలోని ముఖ్యమైన అంశం సమ్మె కాలపు వేతనం చెల్లిస్తామని చెప్పి రెండు నెలలు అవుతున్నా వేతనం ఇవ్వలేదని, వెంటనే సమ్మె కాలపు వేతనం ఇచ్చి అంగన్‌వాడీలను ఆదుకోవాలని అంగన్‌వాడీల సంఘం కన్వీనర్ నాగేశ్వరమ్మ ప్రభుత్వాన్ని కోరారు. రాయచోటి పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత డిసెంబర్ 12 నుండి ఈ జనవరి 22 వరకు సమ్మె చేయగా ప్రభుత్వం దిగి వచ్చి చర్యలు జరిపి అన్ని రకాల డిమాండ్లు నేరవేరుస్తామని చెప్పారని కొన్ని జిఓలు ఇచ్చారన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులలో సమ్మె చేసిన నాటి నుండి నేటి వరకు 2 నెలల వేతనాలు, రెండు నెలల సెంటర్ల అద్దెలు, ఒక నెల కూరగాయల బిల్లులు, 2022 అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 17 నెలల ఈవెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, వెంటనే ఇచ్చి హామీలు అమలు చేయాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ వర్కర్లకు మినీ వర్కర్లకు, హెల్పర్లకు జీతాలు, 2 లేదా 3 నెలల జీతం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సూపర్‌వైజర్లు చెబితే సమ్మె విరమించలేదన్న అంశాన్ని మనసులో పెట్టుకొని లేకపోతే భవిష్యత్‌లో వారికి తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. మూడు యాప్‌లు కలిసి ఒక యాప్‌గా వెంటనే మార్చి తీవ్ర పనిభారం నుండి ఉపశమనం కలిగించాలని ఆమె కోరారు. నాడు నేడు పనుల్లో అంగన్‌వాడిల మీద ఒత్తిడి తగ్గించాలని పేర్కొన్నారు. పై డిమాండ్‌లను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సానుకూలంగా స్పందించినప్పటికీ అమల్లో జాప్యం జరుగుతోందని, వెంటనే పెండింగ్ వేతనాలు బిల్లులు ఇవ్వాలనని పేర్కొన్నారు. లేకపోతే మళ్లీ ఆందోళనలకు సిద్దమవుతామని నాగేశ్వరమ్మ తెలిపారు.